GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం-జనవరి 17-2024 పేజీలు : 4

మిత్రులారా...
ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రస్తుతం
డిజిటల్ మీడియా యుగం నడుస్తోంది
డిజిటల్ మీడియాని ఆదరించండి...
గౌరవించండి....
సముచిత స్థానం కల్పించండి
Regd. No. 100/20
T MEDIA
శనగపాటి మురళీకృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా:8919710365

# ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక

- తెలంగాణ కు పెట్టు బడులు ఆహ్వానం
- సి ఏం రేవంత్ రెడ్డి టీమ్ స్విజ్జర్ ల్యాండ్ పర్యటన




**టి మీడియా, జనవరి 16, దావోస్ :** ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ క్యాంపెయిన్ విజయవంతంగా ప్రారంభించింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సదస్సులో పాలుపంచుకుంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఐటీ, జీవ వైద్య శాస్త్ర రంగానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు, భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రతినిధి బృందం తొలి రోజునే పలువురు ప్రముఖులతో కీలక చర్చలు జరిపింది. దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సోమవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గ్ బ్రెండెతో సమావేశమయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం చీఫ్ తో పాటు నిర్వాహకులు, ఇతర ప్రముఖులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతలను వివరించారు. ప్రభుత్వాలతో పాటు పారిశ్రామికవేత్తలు, వ్యాపార, వాణిజ్య నాయకత్వం కలిసికట్టుగా పని చేస్తే ప్రజలు సంపన్నులవుతారని, సుస్థిరమైన అభివృద్ధితో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడితే ప్రజలు మరింత ఆనందంగా ఉంటారనే దృక్కోణంలో చర్చలు జరిపారు.

అనంతరం, ఇథియోపియా ఉప ప్రధాని శ్రీ డెమెక్ హసెం తో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న కార్యాచరణపై చర్చించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీ శ్రీధర్ బాబుతో పాటు తెలంగాణ ప్రతినిధి బృందం నేషనల్ అసోషియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ ప్రెసిడెంట్ శ్రీమతి దేబ్జానీ ఘోష్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటం, అందుకోసం అనుసరించే భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు. ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చదువుతున్న యువతకు స్కిల్ డెవెలప్మెంట్, ప్లేస్మెంట్ కమిట్మెంట్, ఉద్యోగ కల్పనకు సాయం అందించే అంశాలపై సంప్రదింపులు జరిపారు. స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 54వ వార్షిక సదస్సు జరుగుతోంది. మూడు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు పలువురు ప్రవాసీ భారత ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో మన దేశానికి చెందిన ప్రముఖులను కలిసి వారితో ముచ్చటించటం సంతోషాన్నిచ్చిందన్నారు రేవంత్ రెడ్డి. సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ద్వారా ప్రజలందరి పురోగతి.. నవ తెలంగాణ నిర్మాణానికై మొదలైన తమ ప్రభుత్వ ప్రయత్నంలో భాగస్వాములు కావటం పట్ల ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తపరిచారు.



## మూడు ఎంపీ సీట్లపైనే...

# 3 ప్రధాన పార్టీల గురి

- ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు నేతల క్యూ
- హాట్ సిటీగా మల్కాజిగిరి
- మెదక్ నుంచి బరిలోకి కేసీఆర్?

**టి మీడియా, జనవరి 16,హైదరాబాద్:**లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తెలంగాణలో రాజకీయం హీటెక్కింది. పార్లమెంట్ ఎన్నికల్లో పట్టు సాధించేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీలు.. మూడు స్థానాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ సీట్లను ఎలాగైనా తమ ఖాతాలో వేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నాయి. ఇక్కడి నుంచి బరిలో దిగే వారు సైతం అగ్రనేతలు కావడంతో పార్టీల అంచనాలు మించిపోతున్నాయి.

**ఖమ్మంపై కాంగ్రెస్ గురి**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టింది. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో వ్యూహాలకు పదును పెడుతోంది. ప్రధానంగా ఖమ్మం లోక్ సభ స్థానంపై ఫోకస్ పెంచిన హస్తం పార్టీ.. ఇక్కడి నుంచి సోనియాగాంధీని బరిలో దింపాలని చూస్తోంది. ఇప్పటికే పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ, కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో కూడా దీనిపై తీర్మానం చేశారు. ఖమ్మం నుంచి సోనియా పోటీ చేస్తే.. తెలంగాణతో పాటు ఏపీలో కూడా ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ పార్లమెంట్ స్థానం పరిధిలోని 7 సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీయే గెలుపొందిన క్రమంలో.. ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి గెలుపు నల్లేరుపై నడకేనని భావిస్తోంది.

**ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు నేతల క్యూ..**

ఒకవేళ సోనియాగాంధీ ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు విముఖత చూపిస్తే.. ఇక్కడ బరిలో ఉండేందుకు చాలా మంది నేతలు క్యూ కడుతున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోదరుడు యుగేందర్ పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. వీరితోపాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు రేణుకా చౌదరి, వీ.హనుమంతరావు సైతం ఖమ్మం సీటుపై గురి పెట్టారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు మరోసారి బరిలో దిగే అవకాశం ఉంది. బీజేపీ మాత్రం కొత్త అభ్యర్థిని రంగంలో దింపాలని చూస్తోంది.

**ప్రధాని మోదీని బరిలోకి దింపాలని బీజేపీ ప్లాన్..**

ఇక తెలంగాణలో మల్కాజిగిరి నియోజకవర్గం మరో హాట్ సిటీగా మారింది. ఈ సెగ్మెంట్ పై దృష్టి పెట్టిన బీజేపీ.. ప్రధాని మోదీని ఇక్కడి నుంచి బరిలో దింపాలనే ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. మోదీ ఇక్కడి నుంచి పోటీ చేస్తే.. దక్షిణ భారతదేశంపై ప్రభావం చూపుతుందని కమలనాథులు లెక్కలు వేసుకుంటున్నారు. ఒకవేళ మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు నరేంద్ర మోదీ అంగీకరించకపోతే.. బీజేపీలోని ముఖ్యమైన నేతలు బరిలో నిలిచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు.

**అందరి కన్ను మల్కాజ్ గిరిపైనే..**

బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యజమాని కొమురయ్య, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మల్కాజిగిరి నుంచి పోటీ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అటు కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సీటుపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి పోటీచేసి గెలుపొందారు. రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన ఈ సెగ్మెంట్ లో కచ్చితంగా గెలిచి తీరాలని చూస్తోంది హస్తం పార్టీ. కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నర్సారెడ్డి భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. ఇక మల్కాజిగిరిలో కొత్త అభ్యర్థిని పోటీకి దింపాలని బీఆర్ఎస్ చూస్తుండగా.. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.


**మెదక్ నుంచి బరిలోకి కేసీఆర్?**

మెదక్ లోక్ సభ సీటు ప్రతిసారి గులాబీ ఖాతాలోనే పడుతోంది. ఈసారి కూడా ఎలాగైనా విజయం సాధించాలని కసరత్తు చేస్తున్న బీఆర్ఎస్.. పార్టీ చీఫ్ కేసీఆర్ ను బరిలో దింపాలని చూస్తోంది. కేసీఆర్ పోటీలో ఉంటే ఈ సీటును సునాయాసంగా గెలవొచ్చన్నది గులాబీ దళం వ్యూహం. కేసీఆర్ బరిలో లేకపోతే.. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఒంటేరు ప్రతాప్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, %మీాజ% వెంకటరాంరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇక ఇక్కడ బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీకి సిద్ధపడుతున్నారు. కాంగ్రెస్ తరపున విజయశాంతి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేదా ఆయన భార్య నిర్మల పోటీ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. మొత్తంగా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలు హాట్ కేకుల్లా మారాయి. ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్య నేతలంతా పోటీకి సై అంటుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది.

# ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల

- నిబద్ధతతో పనిచేస్తా

**టీ మీడియా, జనవరి 16,అమరావతి** బీకాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొనినారు. అయితే, అంతకుముందు.. ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్న గిడుగు రుద్రరాజుసోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మల్లికార్జున ఖర్గేకు అందజేశారు. అయితే, గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన గిడుగు రుద్రరాజు.. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన సమయంలోనే పదవీ త్యాగానికి సిద్ధమని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గిడుగు రుద్రరాజు ఏపీ అధ్యక్షుడిగా అందించిన సేవలను




అభినందిస్తూ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చీఫ్‌గా నియామకం తర్వాత షర్మిల మొదటిసారి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. తనను అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ షర్మిల.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ కు ధన్యవాదాలు తెలిపారు. పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, పునర్నిర్మించడానికి నమ్మకంగా పని చేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ పార్టీ ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాగూర్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ సైనికుడితో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని.. మద్దతు కూడా కోరుతున్నానంటూ పేర్కొన్నారు. గిడుగు రుద్రరాజు సహా.. రాష్ట్రంలోని పార్టీ నాయకుల అనుభవాలు, నైపుణ్యాలతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలనుకుంటున్నాను.. అంటూ వైఎస్ షర్మిల ఎక్స్ లో పేర్కొన్నారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై..

# చీఫ్ జస్టిస్ కు నివేదన

- భిన్నమైన తీర్పులిచిన ద్విసభ్య ధర్మాసనం



**టి మీడియా, జనవరి 16, ఢిల్లీ :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన 17ఎ క్వాష్ పిటిషన్ కేసు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందుకు వెళ్లింది. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాబి. ప్రాయాలు వ్యక్తమయ్యా యి. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది భిన్నమైన తీర్పులు వెల్లడించారు. సెక్షన్ 17ఎ అన్వయించడంలో తమకు భిన్నాభిప్రాయాలున్నాయని వారు వివరిస్తూ, ఈ కేసును చీఫ్ జస్టిస్‌కు నివేదించారు. ఇదిలా ఉండగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అక్రమమని, తనపై ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేసు అక్రమని, గతేడాది సెప్టెంబర్ 22న ఏపీ హైకోర్టు తన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# 2024-25 బడ్జెట్ పై కసరత్తు

## -18 నుంచి శాఖల వారీగా సమీక్షలు

**టి మీడియా, జనవరి 16,హైదరాబాద్:**2024-25ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న బడ్జెట్పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు షురూ చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అన్ని శాఖల నుంచి ఆర్థికశాఖ ప్రతిపాదనలు కోరింది. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపిన ఆయా శాఖలు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేకంగా ప్రాధాన్యమిచ్చినట్లు తెలిసింది..మరోవైపు బడ్జెట్ ప్రతిపాదనలపై అన్నిశాఖలతో ఆర్థికశాఖ ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించనుంది. బడ్జెట్ కసరత్తులో భాగంగా అన్ని శాఖలతో ఆర్థికశాఖ సమావేశాలు ఈనెల 18వ తేదీ నుంచి నుంచి ప్రారంభం కానున్నాయి. మంత్రులు, అధికారులతో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమావేశం కానున్నారు. రోజుకు ఇద్దరు చొప్పున మంత్రులకు సంబంధించిన శాఖలతో డిప్యూటీ సీఎం సమావేశం జరగనుంది..ఈ సమావేశాల్లో గ్యారంటీలు, ఎన్నికల హామీల అమలుకు పద్దు కేటాయింపులపై చర్చించనున్నారు. అలాగే ఉద్యోగ నియామాకాలపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్న తరుణంలో రాష్ట్రప్రభుత్వంఓటాన్ అకౌంట్‌కు వెళ్తుందా లేదా పూర్తిబడ్జెట్ ప్రవేశపెడతారా అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది..

## జనం సొమ్ముతో జల్సా రాజకీయాలు..


# బీఆర్ఎస్ కార్పొరేటర్ అరెస్ట్



**టి మీడియా, జనవరి 16,వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అరెస్ట్ అయ్యారు. చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసులో పోలీసులు అరెస్టు చేశారు. కమిట్మెంట్ చిట్టిల పేరుతో వరంగల్, హనుమకొండకు చెందిన సుమారు 100 మంది సభ్యుల నుండి 6 కోట్ల రూపాయల వరకు వసూలుచేసి సభ్యులకు చిట్టి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేసిన పోలీసులు 1 కోటి 15 లక్షలు రికవరీ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26 వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురేష్ పై గాలిపల్లి శ్రవణ్ కుమార్, తైలం గౌతమ్ సాగర్ అనే బాధితులు ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇతని పై రెండు కేసులు నమోదు అయ్యాయి.బాధితుల ఫిర్యాదు మేరకు బాలిన సురేష్ ని అరెస్ట్ చేసిన పోలీసులు నిందితుడి వద్ద నుండి ఒక కోటి పదిహేను లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇతను పది సంవత్సరాల నుండి 1 లక్ష, 2 లక్షలు, 5 లక్షలు, 10 లక్షలు విలువ గల కమిట్మెంట్ చిట్టీలు నడుపుతూ చాలామంది దగ్గర నమ్మకాన్ని సంపాదించారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా నిందితుడు తన చిట్టి సభ్యుల దగ్గర వసూలు చేసిన చిట్టి డబ్బులని నష్టపోయాడు. గత వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తాను కార్పొరేటర్?గా పోటీ చేసినప్పుడు తన సొంత అవసరాలకు వాడుకున్నారు.

అతను రాజకీయంగా ఎదగడానికి, తన ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసి, చిట్టి సభ్యులు అడిగినప్పుడు వాళ్లను మభ్యపెడుతూ కాలం గడుపుతూ వచ్చారు. వాళ్ళంతా నిలదేయడంతో తన ఇంటిని అమ్మి అందరికీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పారు. తన ఇంటిని అమ్మి ఆ డబ్బులతో కొందరికి పెమెంట్స్ చేశారు. మిగిలిన డబ్బులను తన దగ్గర పెట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కార్పొరేటర్‌ను అరెస్ట్ చేసి ఆ డబ్బు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ బోనాల కిషన్ తెలిపారు.

# శ్రీకృష్ణ జన్మభూమి వివాదం : సుప్రీం కీలక తీర్పు



**టి మీడియా, జనవరి 16,న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లోని మధురలో శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఆలయం పక్కనే ఉన్న షాహీ ఈద్గాలో శాస్త్రీయ సర్వేకు అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానం నిలిపివేసింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్లపై తమ స్పందన తెలియజేయాలని హిందూ సంఘాలను సుప్రీం కోర్టు ఆదేశించింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఉత్వర్వులపై స్టే విధించింది. ఆర్కిలయాలజీ నిపుణులతో సర్వేను జరపాలన్న పిటీషన్లపై సుప్రీంకోర్టు ఈ తీర్పు చెప్పింది. దీంతో శ్రీకృష్ణ జన్మభూమి వివాదంపై ఆర్కియాలజీ నిపుణులు సర్వే నిర్వహించనున్నారు. మధుర షాషి ఈద్గా దర్గాలో సర్వేలు నిర్వహించి నివేదికను సుప్రీం కోర్టుకు సమర్పించనున్నారు


# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

## -విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం



**టీ మీడియా, జనవరి 16, న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. తీవ్రమైన చల్ల గాలులతో ప్రజలు వణికిపోతున్నారు. పొగమంచు కారణంగా విజిబిలిటీ తక్కువగా ఉంది. పలు రైళ్ల రాకపోకలు ఆలస్యంగా కొనసాగుతున్నాయి. విమాన సర్వీసులకు కూడా అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాలు నిలిచిపోయాయి. 30 విమానాలు ఆలస్యంగా బయల్దేరనున్నాయి. 17 విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, పంజాబ్‌లలో దట్టమైన పొగమంచు కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, ఉత్తర భారతదేశం అంతటా తీవ్రమైన చలి ఉంటుందని తెలిపింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్‌లో 3.3 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. లోధి రోడ్‌లో 3.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# నాసిన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



**టీ మీడియా, జనవరి 16,పెనుకొండ:** రూ.541 కోట్ల అంచనాలతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం ఏర్పాటు చేసిన జాతీయ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం జగన్, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో 44వ జాతీయ రహదారికి ఆనుకుని 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ శిక్షణ కేంద్రాన్ని నిర్మించారు. ఐఏఎస్‌లకు ముస్సోరి, ఐపీఎస్‌లకు హైదరాబాద్ తరహాలో ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్)కు ఎంపికైనవారికి ఇక్కడ శిక్షణ ఇస్తారు. నాసిన్ కోసం ప్రత్యేక రైల్వేలైన్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## దావోస్ పర్యటనలో సిఎం రేవంత్



**టి మీడియా, జనవరి 16,హైదరాబాద్:** తెలంగాణకు భారీ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ (స్విట్జర్లాండ్)లో పర్యటిస్తున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి నేరుగా దావోస్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి%ూా% ఈనెల 19వ తేదీ వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 54వ సమావేశంలో పాల్గొననున్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సు నుంచి ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ ప్రచారాన్ని ప్రారంభించామని సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం ట్వీట్ చేశారు. ఐటీ, జీవవైవిధ్య రంగంలో తెలంగాణ ప్రాధాన్యత, అనుకూలతలను ప్రముఖులతో చర్చించామని తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బోర్గ్ బ్రెండెతో సమావేశం జరిగిందన్నారు. ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసికట్టుగా పనిచేస్తే ప్రజలు సంపన్నులుగా మారతారని రేవంత్ ఆశించారు. తెలంగాణ పారిశ్రామిక విధానంపై ఇథియోపియా ఉప ప్రధానితో చర్చ జరిగిందని, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం చేపట్టవలసిన కార్యక్రమాలపై నాస్కామ్ ప్రతినిధులతో చర్చలు జరిగాయని సిఎం రేవంత్ పేర్కొన్నారు

## క్రికెట్ పోటీల విజేతలకు మొదటి ట్రోఫీ అందజేసిన

### - ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్పాటర్ ప్రీమియర్ లీగ్ 11 ఎడిషన్ స్పాటర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీల్లో ఫైనల్లో వెంకీ సూపర్ కింగ్స్ వర్సెస్ జెడ్ సూపర్ కింగ్స్ తలాబడ్డాయి. విజేతగా వెంకీ సూపర్ కింగ్స్ విజయం సాధించింది. మొదటి స్థానంలో నిలిచిన వెంకీ సూపర్ కింగ్స్ కి మొదటి ట్రోఫీ అందచేసిన పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఆఫ్రోజ్ ఈ కార్యక్రమంలో శివ సాయి, నర్సింహా నాయుడు, క్రేజీ ఫ్యాషన్ ప్రో.కరుణాకర్ , షాకిర్,స్పాటర్ యూత్ సభ్యులు, ఆర్గనైజర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ వద్ద టిడిపి ఆందోళన



**టీ మీడియా, జనవరి 16,నందిగామ:** ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. ఇటీవల వైసిపి నిర్వహించిన సభలో తంగిరాల సౌమ్యపై అనుచిత వీడియోలను ప్రదర్శించారు. దీంతో ఆమె వైసిపి నేతలు కరీముల్లా, షేక్ యాకుబ్ అలీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెండు రోజుల క్రితం నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండు రోజులు గడిచిన ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో టిడిపి నేతలు పీఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. ఈ క్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావుపై నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ దుర్భాషలాడారు. దీంతో పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీఎం జగన్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితులను అరెస్ట్ చేయకపోతే ఆందోళన కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## రాములోరి అక్షింతలు గడపగడపకు చేరాయి



**టీ మీడియా, జనవరి 16, పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీ శివారులోని చెలిమిళ్ళలో గల వేణుగోపాస్వామి ఆలయం, కోదండ రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాలకు శ్రీ అయోధ్య శ్రీరాములవారి అక్షితలు ఆదివారం లాంచనంగా చేరాయి. ఆయా దేవాలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రతి ఇంటింటికి తిరిగి శ్రీరాముల వారి వైభవాన్ని అక్షతలు అంతరార్థాన్ని తెలియజెప్పారు. ఈనెల 22వ తేదీన అయోధ్య రామయ్య మందిరం నిర్మాణ ప్రతిష్ట విశిష్టతను తెలుపుతూ ఆరోజు ప్రతి ఇంటిలో చేసుకొనే కార్యక్రమాలను కమిటీ సభ్యులు స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యువజన నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

### - రాష్ట్ర ఏఐపిసి కో ఆర్డినేటర్



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** సంక్రాంతి పండుగ సందర్భంగా రేవల్లి మండల కేంద్రంలో రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు యువ నాయకులు రాష్ట్ర ఏఐపిసి కో ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొని క్రీడాకారులకి శుభకాంక్షలు తెలిపి, రోజువారీ జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమైనవి అనీ దేశాభివృద్ధి కోసం యువత కీలక పాత్ర పోషించాలనీ, ఎ సమయంలో ఐనా వారికి తాను అందుబాటులో ఉంటానని తెలిపి మ్యాచ్ ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమములో రేవల్లి మండల ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర, అంజనమ్మ, రాములు , మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి , ప్రతాపరెడ్డి, కర్ణాకరెడ్డి, బాలస్వామి , రాజశేఖర్ రెడ్డి , సుల్తాన్ , వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు రోహిత్, గోపాల్‌పేట మండలం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, వనపర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి , బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన డా.జి. చిన్నారెడ్డి

### - ఏఐసిసి కార్యదర్శి, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** ఖిల్లా ఘనపురం మండలం దోంతి కుంట ముందర తాండా గ్రామానికి చెందిన మత్రునాయక్ ఆరోగ్యంతో చికిత్స చేయించుకోక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 52.500/- రూపాయలను సిఎం సహాయనిధి చెక్కును మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి బాధితుడు మాతృ నాయక్ కు ఆ చెక్కును అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ ,డాక్టర్ నరేందర్ గౌడ్, క్యామ బాలరాజు,రాజు నాయక్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతి ప్రధానం చేసిన డా. జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** గోపాల్‌పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామములో సంక్రాంతి పండగని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధిగా హాజరై మొదటి బహుమతిగా 10000/- వేల రూపాయిలు ట్రోఫీ అందించాడం జరిగింది . ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బొజ్జన్న యాదవ్, ఉపసర్పంచ్ బాలపీరు, యూత్ కాంగ్రెస్ పర్వతాలు యాదవ్, గ్రామ కార్యదర్శి బాలీశ్వరుడు, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు కావలి కృష్ణయ్య లోకారెడ్డి, వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్, వనపర్తి మండల రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

**టీ మీడియా, జనవరి 16, పెబ్బేరు:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పెబ్బేరు మండల,



పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య నేతలు ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి స్వగృహానికి వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమయ్యగారి ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు, సహదేవుడు, నరేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్, రఘువీర్ రెడ్డి, పాత పల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, ఆశన్న నాయుడు, మహేష్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి సాయిరెడ్డి వెంకటయ్య సునీల్ రెడ్డి, పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఉన్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకున్న

### - రావుల చంద్రశేఖర్ రెడ్డి దంపతులు



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** సంక్రాంతి పండుగ సందర్భంగా రావుల.చంద్రశేఖర్ రెడ్డి వారి సతీమణి రావుల.వరలక్ష్మి సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని ప్రార్థించారు.కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.రావుల వెంట మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ గౌడ్ బి.ఆర్. యస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ కెనడా అసోసియేషన్ సంక్రాంతి వేడుకలు



**టి మీడియా, జనవరి 16,కెనడా :** తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు తీన్మార్ సంక్రాంతిగా చింగ్యూజీ సెకండరీ స్కూల్, బ్రాంటెన్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో 800కు పైగా తెలంగాణ వాసులు పాల్గొన్నారు. ఈ వేడుకలను కమిటీ కార్యదర్శి శంతన్ నేరెళ్లపల్లి ప్రారంభించగా, మేఘన గుర్రాల, శైలజ ఎర్ర, స్ఫూర్తి కొప్పు, కుమారి ప్రహళిక మ్యాకల మరియు శ్రీరంజని కందూర్లు జ్యోతి ప్రజ్వలన చేయగా శ్రీరామదాసు అర్గుల గణేష వందనంతో సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.ఈ సంబరాలను తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డు అఫ్ ట్రస్టీ మరియు వ్యవస్థాపక సభ్యుల సహకారంతో విజయవంతముగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ మరియు షో అండ్ టెల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను రాహుల్ బలనేని మరియు జ్యోతి రాచ మధ్యాహ్నం మూడు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణీతలుగా ప్రవీణ్ నీల, ఝాన్సీలక్ష్మి గరిమెళ్ళ , గుప్తేశ్వరి వాసుపిల్లి మరియు మనస్విని వెలపాటి గారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందమందికి పైగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వచనాలను అందించారు. అలాగే %ఇజూూ% స్పాన్సర్ డాక్టర్ సౌజన్య కాసుల మరియు యేసు బాబు గారిచే 2024 టోరెంటో తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించి ముందుగా కమిటీ సభ్యులకు అందజేశారు.తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మన్నెం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం మూలంగా తెలంగాణ పండుగలని మరియు సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసి ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తాయి అని వ్యక్తీకరించారు. శ్రీనివాస్ మన్నెం ఏ దేశమేగినా ఎందు కాలిడినా ఎవ్వరేమనినా పొగడరా నీతల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము తో అనే విధముగా తెలంగాణ కెనడా అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తీన్మార్ సంక్రాంతి ఉత్సవాలను సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు సహకారంతో శ్రీరంజని కందూరి మరియు కుమారి ప్రహళిక మ్యాకల నాలుగు గంటల పాటు యాంకరింగ్ చేసి ప్రేక్షకులను అలరించారు.ఈ ఉత్సవానికి వివిధ విభాగాలలో పోటీలకు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు అనూహ్యమైన స్పందన లభించింది. వేడుకలో గెలిచిన వారందరికీ చివరిలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ రుచికరమైన విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం, కార్యదర్శి శంతన్ నారెళ్ళపల్లి, సంయుక్త కార్యదర్శి రాజేష్ అర్ర, సాంస్కృతిక కార్యదర్శి స్ఫూర్తి కొప్పు, సంయుక్త సాంస్కృతిక కార్యదర్శి కుమారి ప్రహళిక మ్యాకల, సంయుక్త కోశాధికారి రాహుల్ బాలనేని మరియు డైరెక్టర్లు నాగేశ్వరరావు దలువాయి, ప్రణీత్ పాలడుగు, భగీరథ దాస్ అర్గుల, ప్రవీణ్ కుమార్ సామల, బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చైర్మన్ నవీన్ ఆకుల మరియు వ్యవస్థాపక కమిటీ చైర్మన్ అతిక్ పాషా వ్యవస్థాపక సభ్యులు దేవేందర్ రెడ్డి గుజ్జుల, కోటేశ్వర రావు చిత్తలూరి, కలీముద్దీన్ మొహమ్మద్, ప్రకాష్ చిట్యాల, అఖిలేష్ బెజ్జంకి, హరి రావుల్, సంతోష్ గజవాడ, వేణుగోపాల్ రోకండ్ల, ప్రభాకర్ కంబాలపల్లి, విజయ్ కుమార్ తిరుమలపురం మరియు పలువురు సంస్థ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం కృతజ్ఞతా వందన సమర్పణతో సంక్రాంతి వేడుకలను ఘనముగా ముగించారు.

# విశాఖలో జివిఎల్ 'సంక్రాంతి' దందా

### -ప్రభుత్వ రంగ సంస్థలపై 'చందాల' భారం

### -ఎస్‌బిఐ లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్ ?




**టి మీడియా, జనవరి 16,విశాఖ బ్యూరో :** ఆయన ఇక్కడ నుంచి ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. కేంద్ర, రాష్ట్రాల్లో ఏ సభకూ విశాఖ నుంచి గెలవలేదు. కనీసం నామినేట్ చేయబడలేదు. బిజెపి నాయకునిగా విశాఖ కేంద్రంగా గడిచిన రెండేళ్ల నుంచీ హడావుడి చేస్తూ సొంతంగా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఆయనే జివిఎల్ నరసింహారావు. విశాఖపట్నంపై దృష్టి సారించి రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ విశాఖ పార్లమెంట్ పరిధిలో పర్యటనలు చేస్తున్నారు. సంక్రాంతి మహా సంబరాల పేరుతో విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ.కోట్లు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు సమాచారం.

### ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులతో భేటీ ఇందుకేనా ?

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయమైన విశాఖలో పరిశ్రమల అధిపతులతో నిత్యం సమావేశాలు, భేటీలు నిర్వహిస్తూ 'కేంద్రం తనను ఎపికి దూతగా పంపింది' అంటూ జివిఎల్ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికులు సుమారు రెండేళ్లుగా కేంద్రంపై పోరాడుతుంటే ఆ ఉద్యమంపై నీరుజల్లేందుకు ఆయన తప్పుడు ప్రకటనలకు పాల్పడుతున్నారు. 'ప్రయివేటీకరణ ఆగిపోయిందని ఒకసారి, కేంద్ర స్టీల్ మంత్రితో చర్చించానని, అమిత్ షా హామీ ఇచ్చారని మరోసారి ప్రకటనలు ఇస్తూ, తప్పుదారి పట్టించే యత్నం చేశారు. చైతన్యవంతమైన స్టీల్ కార్మికవర్గం జివిఎల్ ఎత్తులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలు, కార్మికుల ముందు ఉంచుతోంది. కేంద్రంలోని బిజెపి, హోంమంత్రి అమిత్ షా పేరు చెప్పుకుంటూ జివిఎల్ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆయన 'సంక్రాంతి' సంబరాలు నిర్వహించడం పెద్ద చర్చనీయాంశమైంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ద్వారా లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్ చేయించుకున్నట్లు సమాచారం. ఎస్‌బిఐపైనే కాకుండా మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలపైనా ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు చందాల రూపంలో వసూలు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కాలంలో హెచ్‌పిసిఎల్, హిందుస్థాన్ షిప్‌యార్డు, నేవల్ కమాండ్, స్టీల్‌ప్లాంట్, ఎన్‌టిపిసి సిఎమ్‌డిలు, ఎమ్‌డిలతో జివిఎల్ పలు దఫాలు చర్చలు జరపడంపైనా విమర్శలు వస్తున్నాయి.

### 12 నుంచి 15 వరకూ మహా సంక్రాంతి సంబరాలు

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మహా సంక్రాంతి సంబరాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలపై ఆర్థిక భారాన్ని రుద్దినట్లు ఆ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీచ్ రోడ్డులో ఒక ఇంట్లో జివిఎల్ ఉంటూ పిఆర్‌ఒల వ్యవస్థ ద్వారా పలు కార్యకలాపాలు చేపడుతున్నారు. 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున బరిలో దిగుతున్నట్లు ఇప్పటికే తనకు తానే ప్రకటించుకున్నారు. అయితే, పలువురు బిజెపి సీనియర్ నాయకులు జివిఎల్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

### సెట్టింగులకు రూ.60 లక్షలు పైనే

సంక్రాంతి సంబరాలకు అయ్యే సెట్టింగుల ఖర్చే రూ.60 లక్షల మేరకు ఉంటుందని తెలుస్తోంది. రోజూ కల్చరల్ కార్యక్రమాల పేర జబర్దస్త్ టీముల సందడి, పల్సర్ బైక్ ఝాన్సీ ఆటలు, సినీ తారలను 14న తీసుకొచ్చి ఆటా పాట ఏర్పాటు చేశారు. వీటి ఖర్చంతా ఎస్‌బిఐపై రుద్దినట్లు సమాచారం.

# రామ మందిరంపై ఎగిరే జెండా రెడీ



**టి మీడియా, జనవరి 16,అయోధ్య:** చిహ్నంగా సూర్యుడు, దేవ కాంచన చెట్టు.. వీటి ప్రాముఖ్యత ఏమిటంటే జనవరి 22న అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయంలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుండడంతో దేశవ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. కాగా రామాలయంపై ఎగురవేయాల్సిన జెండా డిజైన్‌ను మార్చినట్లు సమాచారం...రామ మందిరం పై ఎగిరే జెండాపై ఉదయిస్తున్న సూర్యుడు, లోపల జై శ్రీ రామ్ నినాదం, కోవిదర్ చెట్టు (దేవ కాంచన చెట్టు) చిహ్నంగా చిత్రీకరించబడింది. శ్రీరామ మందిరంలో రామ్ లల్లా ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మధ్యప్రదేశ్‌లోని రేవా నుంచి 100 జెండాలను పంపుతున్నారు. రేవాలోని హర్దువా గ్రామానికి చెందిన లలిత్ మిశ్రా వీటిని సిద్ధం చేశారు.ఇటీవల రామ జన్మభూమి తీర్థం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌కి లలిత్ మిశ్రా రామాలయం జెండా ముసాయిదాను కూడా అందించారు. ఐదుగురు సభ్యుల కమిటీ కూడా కొన్ని మార్పులు చేయాలని సూచించింది. ఇప్పుడు కొత్త డిజైన్‌ను కమిటీ ముందుంచనున్నారు. దీని తర్వాత జెండా పొడవు, వెడల్పు నిర్ణయించనున్నారు. రామ మందిరం శిఖరంపై అలంకరించనున్న ఈ జెండా చాలా ప్రత్యేకంగా పరిగణించబడుతుంది...సూర్యవంశ చిహ్నం సూర్యుడని, అందుకే ఈ జెండాపై సూర్యుని చిహ్నం మలచబడిందని లలిత్ మిశ్రా చెప్పారు. దేవ కాంచన చెట్టు.. అయోధ్య రాజ వృక్షం. భారతదేశంలో ప్రస్తుతం మర్రి చెట్టును జాతీయ వృక్షంగా పిలుస్తున్నట్లుగా.. ఆ సమయంలో దేవ కాంచన చెట్టుని రాజ వృక్షంగా పరిగణించేవారు...

### పురాణాలలో దేవ కాంచన చెట్టు ప్రస్తావన

కాలక్రమేణా దేవ కాంచన చెట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ చెట్టు హిందూ మతపరమైన దృక్కోణంలో చూస్తే చాలా ముఖ్యమైనది. దీని ప్రస్తావన పురాణాలలో కూడా కనిపిస్తుంది. పురాణ విశ్వాసాల ప్రకారం ఋషి కశ్యపుడు ఈ చెట్టును సృష్టించాడు. ఈ చెట్టు ప్రస్తావన హరివంశ పురాణంలో కూడా ఉంది. ఈ పురాణాన్ని ప్రామాణికంగా తీసుకుని దేవ కాంచన చెట్టుని అయోధ్య రాజ జెండాలో చిత్రీకరించబడింది. అందుకే రామాలయంలోని జెండాలో ఈ చెట్టుని చిహ్నంగా ఉపయోగించినట్లు తెలుస్తోంది...వాల్మీకి మహర్షి వాల్మీకి రామాయణంలో ఈ చెట్టుని ప్రస్తావించారు. అలాగే ఈ చెట్టు పర్యావరణానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా ఈ చెట్టులో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. రామాయణంలో శ్రీరాముడిని అయోధ్యకు తిరిగి రమ్మని అభ్యర్థించడానికి భరతుడు చిత్రకూటానికి వెళ్లినప్పుడు భరతుడి రథంపై ఉన్న జెండాపై దేవ కాంచన చెట్టు ఉన్నట్లు పేర్కొన్నారు. అన్న రామయ్యతో పాటు వనవాసంలో ఉన్న లక్ష్మణుడు దూరం నుండి ఆ జెండాను చూసి గుర్తించి.. తమ వైపు వస్తోంది అయోధ్య సైన్యం మాత్రమే అని ఊహించినట్లు పేర్కొన్నారు.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

### - గోడపత్రిక విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ జన సమితి పార్టీ గోడపత్రిక ఆవిష్కరణ చేసిన జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు కేంద్రప్రభుత్వ వివక్షత పై రాష్ట్ర సదస్సుల్లో సుదీర్ఘంగా చర్చించుట.

డిమాండ్స్ : కృష్ణాజాల్లాలలో న్యాయమైన వాటా తేల్చాలి.. ఉద్యోగ విభజనను పూర్తిచేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలి. పెండింగ్ లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థల ఆస్తులు తెలంగాణకి విభజించాలీ.. రాష్ట్రంలో హర్టీ కల్చర్ యూనివర్సిటీ వెంటనే ఏర్పాటు చేయలీ.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలి. తెలంగాణలో పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కరించారు. పైరాష్ట్రస్థాయి సదస్సు జనవరి 21మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాదు నందు ఉదయం 10 గంటలకు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ అధ్యక్షతన ప్రారంభమవుతున్నట్లు ఆయన తెలిపారు నియంతను గద్దె దించిన తెలంగాణ ప్రజలకు జెజె లు తెలుపుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు కు వనపర్తి జిల్లాలోని తెలంగాణ జన సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి పార్టీ ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య, టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు, టౌన్ ప్రధాన కార్యదర్శి శాంతారాం నాయక్. నక్క వెంకటస్వామి,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

### - ఏఐపిసి రాష్ట్ర కో ఆర్డినేటర్



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** గోపాల్‌పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామనికి చెందిన జనిగే నర్సింహ కొద్దిరోజుల క్రితం అనారోగ్యం వల్ల స్వర్గియులు అయినారు. ఈ విషయం తెలుసుకున్న మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపి అర్థిక సహాయం అందించాడం జరిగింది . వీరితో పాటు గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి , గ్రామ సర్పంచ్ శేఖర్ రెడ్డి , గ్రామ అధ్యక్షుడు బొజ్జన్న , ఉపసర్పంచ్ బాలపీరు , యూత్ కాంగ్రెస్ పర్వతాలు , ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్ , వనపర్తి మండల రైతు కాంగ్రెస్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని అక్షతలు వితరణ



**టీ మీడియా, జనవరి 16, పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో శ్రీరామచంద్రుల వారి అక్షతలను ప్రతి ఇంటికి వితరణ గావించారు. 8 వ వార్డు లోని శ్రీమతి మోతె చంద్రమ్మ అక్షతలను గౌరవంగా పూజించి, మంగళ మేళతాళాలతో ఇంటింటికి తిరిగి స్వామి వారి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎల్లారెడ్డి కోఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. శివసాయి ఎం. లక్ష్మీకాంత్ మోతె రాఘవేంద్ర, యం.జోతీష్, అశోక్, సాయికిరణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన

### డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** సంక్రాంతి పండుగ సందర్భంగా వనపర్తి మండలం అంజనగిరి గ్రామం యువకుల కోరిక మేరకు గ్రామములో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో బాగంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందించిన మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లినరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

## అయ్యప్ప స్వామి పల్లకిసేవలో వైస్ చైర్మన్



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలుదేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కౌన్సిలర్స్ కాగితాల లక్ష్మి నారాయణ, పుట్టపాకాల మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని నమ్ముకున్న పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని 41రోజులు దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని వైస్ చైర్మన్ వాకిటి. శ్రీధర్,సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించి సాగనంపారు.ఈ కార్యక్రమంలో పి.రమేష్ గౌడ్,తిరుమల్ , గులాం ఖాదర్ ఖాన్, పాషా,రిటైర్డ్ అర్.టి.సి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు మండలం పరిధిలో కొత్త సూగూరు గ్రామం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్వర్యంలో మానవాళికి మార్గదర్శకం చేసిన భగవాన్ శ్రీ రాముడికి పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి శ్రీ అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

## సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జనవరి 16, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం, నీరుకుల్ల గ్రామంలో ఫిబ్రవరి నెలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి జాతర కోసం తగు ఏర్పాట్లను తొందరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో న్యాయమూర్తి మంజుల పూజలు



**టీ మీడియా, జనవరి 16, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని గుంతకల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మంజుల శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఏఈఓ మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నివాళులు అర్పించిన డాక్టర్. జి. ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం మర్రికుంట కు చెందిన తేనేటి మణ్యమ్మ స్వర్గీయులు అయినారని తెలుసుకున్న మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి చిన్నారెడ్డి అక్కడికి చేరుకుని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. వీరితో పాటు వనపర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్ తదితరులు వెల్లడం జరిగింది .

## ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలను అరికట్టాలి



**టీ మీడియా, జనవరి 16,నిజామాబాద్:** నిజామాబాద్ నగరంలో ప్రైవే ట్ ఆసుపత్రి నిర్వహకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరించడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్ప డి ఆసుపత్రికి వచ్చే రోగులు, నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రాఫిక్ నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనలిస్టు కాంగ్రె స్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ మునిసిపల్ కమిషనర్ మకరం ద్ ని కోరారు. నిజామాబాద్ నగరం లోని మున్సిపల్ కార్యాలయం లో పార్కింగ్ కు స్థలం లేకున్నా పెద్దపెద్ద భవనాలు నిర్మించి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడడం పై నేషనలిస్టు కాంగ్రె స్ పార్టీ తెలంగాణ ఆధ్వ ర్యం లో నాయకులు ముని సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అంద జేసి మాట్లాడారు. నిజామాబా ద్ నగరంలోని ఖలీల్వా డి, చుట్టుపక్కల ప్రాంతాల్లో విచ్చ లవిడిగా నిబంధనలు పాటిం చకుండా ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు బహుళ అంత స్తుల మేడలను నిర్మిస్తున్నారని ఆరోపించారు.ముఖ్యంగా సెట్ బ్యాక్, నిబంధనలు పాటించ కుండా ప్రవేట్ ఆసుపత్రుల వారు ఇష్టారాజ్యంగా వ్యవహ రించడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని మండిపడ్డారు. తీవ్ర అస్వస్థ తకు గురై , రోడ్డు ప్రమాదంలో గురైనప్పుడు గానీ, అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం నిజా మాబాద్ నగరంలోని ఖలీల్ వాడి ప్రాంతానికి వస్తే అంతే సంగతులు%శా% వైద్యం కోసం వచ్చే రోగులు అంబులెన్స్ లో ఇతర వాహనాల్లో వచ్చి నప్పుడు ట్రాఫిక్ లో ఇరుక్కొని గాల్లోనే ప్రాణాలు పోతున్నా యని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధి కారులు చర్యలు ఎందుకు తీసు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖలీల్వాడిలో ప్రవేట్ ఆసుపత్రుల ఆగడాలను అరికట్టి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలోఎన్ సిపి రాష్ట్ర మైనా రిటీ అధ్యక్షురాలు అక్తిరిబేగం, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ మూద్ పాషా, జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, మైనార్టీ నిజా మాబాద్ వర్కింగ్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అలీమ్, నగర అధ్యక్షురాలునసీం ఫాతిమా, కౌసర్ పాల్గొన్నారు

## సిరిసిల్ల వస్త్ర రంగంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి

**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



టి మీడియా, జనవరి 16,హైదరాబాద్:సిరిసిల్ల వస్త్ర రంగంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై వస్తున్న సంక్షోభ వార్తలపై కెటిఆర్ స్పందించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లకుండా గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే, కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎంతగానో అభివఅద్ధి చెందిందని, ఎంతో నైపుణ్యం కలిగిన పవర్‌లూమ్ నేతన్నలు, అభివఅద్ధి చెందడమే కాకుండా తమ కార్యకలాపాలను విస్తరించారని చెప్పారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహకారమే ఇందుకు ప్రధాన కారణమని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలని కోరారు. గత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఈ పరిశ్రమ బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సహకారం ఉంటే తమిళనాడులో ఉన్న తిరుపూర్ వస్త్ర పరిశ్రమతో సమానంగా పోటీ పడగలిగే అవకాశాలు ఈ రంగానికి ఉన్నాయనీ అయితే ఈ రంగానికి సంబంధించి గత 15 రోజులుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈ పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలోకి వెళుతుందని కెటిఆర్ పేర్కొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**- ఏఐపిసి రాష్ట్ర కో ఆర్డినేటర్**



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణానికి చెందిన యువకులు శివ , వినయ్ థైక్వాండో అండర్ 19 జాతీయ స్థాయి కి ఎన్నికైన విషయం తెలుసుకున్న మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి గారి కుమారుడు , ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి వారిని, వారి కోచ్ మహేష్ ని అభినందించి జాతీయస్థాయి లో గెలిచి రావాలని వారిని కోరడం జరిగింది.వారి ప్రయాణానికై కొంత స్పాన్సర్‌షిప్ అందించాడం జరిగింది . ఈ కార్యక్రమములో వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ , ఏఐపిసి జిల్లా కో కోఆర్డినేటర్ నాగార్జున , గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి , వనపర్తి మండల రైతు కాంగ్రెస్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సూదిని జైపాల్ రెడ్డి 82వ జయంతి వేడుకలను పీవీఎన్ఆర్ మార్గ స్ఫూర్తి స్థల్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి పాటించిన నైతిక విలువలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. జైపాల్ రెడ్డి ఓ మహా నాయకుడు దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక ముద్రను వేసున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చాలా కీలక పాత్ర పోషించారని, హైదరాబాద్ కు మెట్రో రావడంలో జైపాల్ రెడ్డి కృషి ఎంతో ఉందని, జైపాల్ రెడ్డి చొరవతోనే కల్వకుర్తి ఎత్తిపోత పథకం సాకారమైందని ఉమ్మడి పాలమూరు జిల్లా సస్యశ్యామలం అయ్యేందుకు ఆయనే పునాదులు వేశారని, దేశానికి, రాష్ట్రానికి జైపాల్ రెడ్డి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు.దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలుగా గుర్తుగా జైపాల్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీ మల్లు రవి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన అయ్యప్ప ఆలయం



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయములో ముత్తు గురుస్వామి శిష్య బృందం యొక్క ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది.41రోజులు భక్తిశ్రద్ధలతో దీక్ష పూర్తి చేసి ఇరుముడి సమర్పించడానికి స్వాములు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామినీ దర్శించుకొని ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏండ్లుగా సమాజమంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,అష్ట ఆయిశ్వర్యాలతో వుండాలని కోరుకుంటూ దీక్ష చేసిన స్వాములు అభినందనీయులు అని అన్నారు. వారి యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని ఆ అయ్యప్ప కృపాకటాక్షలు కలగాలని కోరుకున్నారు.ఈ యాత్రకు వెళుతున్న లక్ష్మినారాయణ, వాకిటి.శ్రీదర్, నందిమల్ల.అశోక్, పుట్టపాక మహేష్ గురుస్వాములను సన్మానించారు. శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములకు రావుల చంద్రశేఖరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 41రోజులు దీక్ష పూర్తి చేసి ఇరుముడి సమర్పించడానికి వెళుతున్న స్వాముల యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాఘుమా రెడ్డి కృష్ణ సాగర్, బాల్ రెడ్డి,అనిల్,మధు,రాజేష్,జనార్దన్,నక్క.రాములు,ప్రకాష్ గురుస్వాములుతో పాటు లోక్ నాథ్ రెడ్డి జెడ్పీ చైర్మెన్, మునిసిపల్ గట్టు యాదవ్,పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్,కంచె.రవి, ఉంగ్లమ్మ్. తిరుమల్, చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల సమస్యలు పట్టించుకోకపోవడం దారుణం



**టీ మీడియా, జనవరి 16, మహానంది:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పట్టించుకోకపోవడం దారుణమని అంగన్వాడీ కార్యకర్త కొండమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె 36 రోజులకు చేరుకుంది. వారు మాట్లాడుతూ.. పండగ రోజులను, కుటుంబాన్ని వదిలేసి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి, కొంచెం కూడా తమ మీద జాలి కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్వాడిలా సమస్యలు పరిష్కారం చేయాలని, గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000 రూపాయలు పెంచాలని, అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు

**- ఎంపిడిఓ శివ నాగజ్యోతి**



**టీ మీడియా, జనవరి 16, మహానంది:** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శివ నాగజ్యోతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు మండల స్థాయి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులపై బుధ, గురువారాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని,ఈ శిక్షణ కార్యక్రమానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫ్రంట్ లైన్ వర్కర్లు, ఫంక్షనల్ కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ నేతలు అయోధ్యకు వెళ్తేందుకు అభ్యంతరంలేదు

- ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం
- అన్ని మతాలు సమానమే
- ప్రాణ్ ప్రతిష్ఠపై తొలిసారిగా స్పందించిన రాహుల్ గాంధీ




**టీ మీడియా, జనవరి 16, నాగాలాండ్ :**రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నాగాలాండ్‌కు చేరుకుంది. నాగాలాండ్ రాజధాని కోహిమాలో యాత్ర చేపట్టారు రాహుల్. రామమందిరం ప్రారంభోత్సవంపై ఆయన తొలిసారి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం అని , బీజేపీ-ఆర్ఎస్ఎస్ కలిసి చేస్తున్న ఫంక్షన్‌కు తాము అందుకే వెళ్లడం లేదన్నారు రాహుల్. తమకు నని స్పష్టం చేశారు. హిందూ మతపెద్దలు కూడా ఈ కార్యక్రమానికి వెళ్లడం లేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.అయోధ్యలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ కార్యక్రమంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లోని కోహిమాలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి సంబంధించి హిందూ మతానికి చెందిన ముఖ్యమైన వ్యక్తులు కూడా ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్నికలకు సంబంధించినదిగా మారింది. అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళకూడదని నిర్ణయించుకున్నారు. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే మా పార్టీ, కూటమి నుంచి వెళ్లాలనుకునే వారు అక్కడికి వెళ్లవచ్చు అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అయోధ్యకు వెళ్లబోనని సైగల ద్వారా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అయోధ్య న్యాయ యాత్ర మార్గంలో లేదు. బీజేపీని ఎదుర్కోవడానికి భారత కూటమి పూర్తిగా సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీ ప్రకటించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అనేది భావజాల ప్రయాణం. భారత కూటమి ఎన్నికల్లో బాగా పోరాడి విజయం సాధిస్తుందన్నారు. న్యాయ యాత్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం, కుల గణన వంటి అనేక సమస్యలను పరిష్కార మార్గంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో భారత కూటమి పొత్తుపై స్పందించిన రాహుల్.. "మేము బెంగాల్‌లోని మా మిత్రపక్షాలతో చర్చిస్తున్నాము, ప్రస్తుతం సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ఎటువంటి చిక్కు లేదు." అయితే, కొన్ని రాష్ట్రాల్లో సమస్య ఉందని ఆయన అంగీకరించారు. హింస జరిగిన తర్వాత కూడా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్‌కు వెళ్ళకపోవడంపై రాహుల్ తప్పుబట్టారు. నాగాలాండ్‌కు ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదన్నారు.ఇదిలావుంటే, అయోధ్య రామాలయం ప్రారంభమయ్యే జనవవరి 22వ తేదీన రాహుల్ జోడో యాత్ర అసోం చేరుకుంటుంది. గౌహతి లోని శివాలయంలో రాహుల్ ఆ రోజు ప్రత్యేక పూజలు చేస్తారు.

# అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు

## ఉపముఖ్యమంత్రిమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**టీ మీడియా, జనవరి 16,ఖమ్మం :** అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో వివిధ శాఖలచే పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. మధిర మునిసిపల్ పరిధిలో టెండర్ ప్రక్రియ పూర్తయి, పురోగతిలో ఉన్న పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని, ట్రాఫిక్ లేకుండా వుండే రహదారిపై వారికి వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు. ట్యా%శీ%క్ బండ్ పై రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబారిపేట చెరువులో గణేష్ నిమజ్జనానికి బదులు ప్రత్యామ్నాయ చెరువును గుర్తించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే చేపట్టాల్సిన నూతన పనులు, బిటి రోడ్ల అభివృద్ధి పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలల భవనాలను, నియోజకవర్గంలో మంజూరు అయి, ఇతర ప్రదేశాల్లో నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో 3 ఎస్సి, 4 బిసి, ఒక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా, స్వంత భవనాలు లేని వాటికి స్థల కేటాయింపు అయినచోట భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాన్నారు. కట్టలేరు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాలిముడి పనులు అసంపూర్తిగానే అప్పగించారని, మిగులు పనులు పూర్తి చేయించాలని అన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సర్వే ప్రక్రియ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జాలిముడి కుడి, ఎడమ కాల్వల ఆధునీకరణ చేయాలన్నారు. స్నానాల లక్ష్మీపురం దేవాలయాన్ని అభివృద్ధి పర్చలన్నారు. నదికి ఇరువైపులా స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పెద్ద చెరువు, జమలాపురం, ఇంద్రాయ చెరువు బండ్లను అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 131 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు, ఇంకనూ స్వంత భవనాలు లేని పంచాయతీలకు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి జాబితా ఇవ్వాలన్నారు. కనెక్టివిటీ లేని అనుబంధ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 245 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 89 పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టగా, 50 పాఠశాలల్లో పనులు పూర్తికాగా, 14 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తయి, పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, అధికారులు అన్ని పారామీటర్స్ తనిఖీలు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు.

అనంతరం రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఆసుపత్రి ప్లానును పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రూ 2.65 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్, లాంగ్ జంప్ కోర్ట్, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. కళాశాల స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు మినీ స్టేడియంలో క్రీడా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు

**- అందించిన యువ సంకల్ప ఫౌండేషన్**



**టీ మీడియా, జనవరి 16, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం ఉన్న సందర్భంగా, సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించాలని ఆలోచన తన మదిలో కదలడంతో ముగ్గుల పోటీలు నిర్వహించాలని తలచి యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉన్న అతను తన సభ్యులతో చర్చించుకుని ముగ్గుల పోటీలను వినూత్న రీతిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఎలాంటి టెన్షన్ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో తన ఇంటి ముందు వేసిన ముగ్గును ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటలోగా యువ సంకల్ప ఫౌండేషన్ వారి వాట్సాప్ నెంబర్ కు పంపించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కేవలం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వారికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లుగా ముందస్తుగా తెలియజేశారు. ఒంటిగంట వరకు 87 మంది తమ పేర్లను తాము వేసిన ముగ్గులను వాట్సప్ ద్వారా అందజేశారు. కొంతమంది సుమారు 100 మందికి పైగా ఇతర ప్రాంతాల వారు కూడా పంపించడంతో వాటిని రిజెక్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డు నుండి ఇందులో పాల్గొనడం జరిగింది. మొదటి స్థానాన్ని జవహర్ నగర్ కు చెందిన శెట్టి శివప్రియ సాయి ప్రియ గెలుచుకోగా ద్వితీయ బహుమతిని మెయిన్ రోడ్ సుంక స్వప్న గెలుచుకుంది తృతీయ బహుమతిని వివేకానంద కాలనీకి చెందిన కామణి వినోద కైవసం చేసుకుంది వీరితోపాటు పదిమంది మహిళలను ఎంపిక చేసి వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో ఈ ముగ్గుల పోటీలో నిర్వహించిన నిర్వాహకులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో సమావేశం ఏర్పాటు చేసి నగదు బహుమతి.దాతలు మిట్టపల్లి ప్రవీణ్, కన్సిలేషన్ బహుమతులు దాతలు. అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ తుమ్మ రాజ్ కుమార్ ల చేయూతతో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 3000. రూపాయలు రెండవ బహుమతిగా 2000 రూపాయలు మూడో బహుమతిగా 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ చిలకాని విశ్వనాథ్, ఫౌండేషన్ సభ్యులు కామిని రాజేంద్రప్రసాద్, తుమ్మా నిశాంత్, ఎనగందుల మల్లేశం, కొలిపాక రవీందర్. ఓదెలు, శెట్టి శ్రీనివాస్, శేఖర్ ,వెంకటేష్ మహిళలు అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి, బల్మూరి



**టి మీడియా, జనవరి 16,హైదరాబాద్:**తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులను ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ పేర్లను ఫైనల్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు వారికి ఫోన్ చేసి సమాచారం అందించారు. నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అద్దంకి దయాకర్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుంచి టిక్కెట్ ఆశించారు. కానీ టిక్కెట్ దక్కలేదు. బల్మూరి వెంకట్ 2021 హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల గడువు జనవరి 18, గురువారంతో ముగియనుంది. ఎల్లుండి లోగా వారు నామినేషన్ దాఖలు చేయనున్నారు.

### పార్టీకి విధేయతగా ఉన్నందుకే ఎమ్మెల్సీ టిక్కెట్ం అద్దంకి

తనకు టిక్కెట్ రాకపోయినా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డానని.. తన విధేయతను చూసే తనకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్ఠానం అవకాశం ఇచ్చిందని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులను ఖరారు చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసిన కార్యకర్తకు పార్టీ ఇచ్చిన గుర్తింపుగా దీనిని తాను భావిస్తానన్నారు. పని చేసే వారికి అవకాశమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మొదటి నుంచి చెబుతున్నారన్నారు. ఏదేమైనా పార్టీ కోసం పని చేసిన తమలాంటి వారికి గుర్తింపు ఉందని భరోసా కల్పించేలా అధిష్ఠానం ప్రకటన ఉందన్నారు. తాను తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మంచి మెజార్టీ వచ్చేదని కానీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి టిక్కెట్ రాకున్నా పని చేశానని తెలిపారు. రేవంత్ రెడ్డి గురించి చెబుతూ పీసీసీ ప్రెసిడెంట్ ఇప్పటి ముఖ్యమంత్రి అని మాట్లాడారు. అయితే తాను పీసీసీ ప్రెసిడెంట్ అని ఎందుకు అన్నానో కూడా ఆయన చెప్పారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఆయన నిబద్ధతతో పని చేశారని.. అందుకే సీఎం రేసులో ఎక్కువమంది ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డికే ముఖ్యమంత్రి పదవి దక్కిందని, అందుకే ఆయనను పీసీసీ ప్రెసిడెంట్ అని అంటున్నానని తెలిపారు.

పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా తాను పని చేశానన్నారు. తనకు టిక్కెట్ ఇవ్వని పలు సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశానని గుర్తు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోనూ తనకు టిక్కెట్ ఇవ్వకపోయినా పార్టీ కోసమే పని చేశానన్నారు. టిక్కెట్ రానివారు చాలామంది పార్టీని వీడి వెళ్లారని.. ఆ పరిస్థితుల్లో తాను కూడా వెళతానని చాలామంది భావించారని చెప్పారు. కానీ తాను పార్టీ కోసమే పని చేశానన్నారు. అద్దంకి దయాకర్ అంటే ఎవరికైనా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా గుర్తుకు వస్తారన్నారు.

## మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణానికి చెందిన గోకం వెంకన్న కుమారుడు గోకం దినేష్ పోయిన నెల పైచదువులకై అమెరికా వెళ్ళడం జరిగింది . అక్కడ వారు ఉన్న గదిలో రూమ్ హీటర్ గ్యాస్ లీక్ అవ్వడంతో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి వనపర్తి లోని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని , దినేష్ పార్థివదేహాన్ని భారత దేశానికి తీసుకోచెందుకు అధికారులతో మట్లాడతానని తెలిపారు. వీరితో పాటు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖమ్మర్ , వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్ ,టౌన్ కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ , దిలీప్,30వ వార్డు అధ్యక్షుడు నవీన్ , అసిఫ్ , నిఖిల్, సాయి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు .

# పండగ వేళ విషాదాలు

## గాలిపటాలు ఎగరేస్తూ 9మంది మృతి



**టి మీడియా, జనవరి 16,హైదరాబాద్::** పండుగ వేళ హైదరాబాద్ నగరంలో వరుస విషాదాలు చోటుచేనుకున్నాయి. ఇప్పటివరకు గాలిపటాలు ఎగురవేస్తూ 9మంది మృతి చెందారు. రహ్మత్‌నగర్‌లో స్నేహితులతో కలిసి గాలిపటాలు ఎగరవేయడానికి వెళ్లిన కపిల్ దేవ్ (23) అనే యువకుడు ఐదంతస్తుల భవనంపై నుంచి ప్రమాదశాత్తూ కిందపడి మృతి చెందాడు. అతడి మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగురు స్నేహితుల ప్రమేయంపై అనుమానంతో కుటుంబ సభ్యులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. హైదరాబాద్ యాప్రాల్‌లో పతంగి ఎగరవేస్తూ భువన్ సాయి అనే బాలుడు భవనంపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. కాగా మంగళవారం ఒక్క రోజే ఇద్దరు మృతి చెందారు.

## నేటి నుండి కృష్ణ బ్రిడ్జి పై నుండి వాహనాల రాకపోకలు బంద్

**-ఎస్పీ యోగేష్ గౌతమ్**



**టి మీడియా, జనవరి 16,నారాయణపేట:**-నారాయణపేట జిల్లాలోనీ కృష్ణ బ్రిడ్జి నుండి రాయచూర్ కి వెళ్లే వాహనాలను పూర్తిగ రేపటి నుండి నేటి నుండి అనగా మంగళవారం ఉదయం 5:00 గంటల నుండి 45ల వరకు బంద్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ (బ్రిడ్జ్) వంతెన ను కర్ణాటక ప్రభుత్వం మరమ్మత్తులు చేయు సందర్భంగా %చీం%-167 రహదారిని బంద్ చేయడం జరుగుతుందని కృష్ణా, మక్తల్, మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారుల కు అవగాహన నిమిత్తం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైచూర్ కి వెళ్ళే వారు మరికల్ సబ్ స్టేషన్ నుండి చిత్తనూరు, అమరచింత జూరాల డ్యాం, గద్వాల్ మీదుగా కేటీ దొడ్డి రాయచూర్ కు డైవర్షన్ చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. వాహనదారులు గమనించగలరు, పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా నమోదు చేయాలి



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు. ఆర్డిఓ. తాసిల్దార్ లతో శుద్ధమైన ఓటర్ జాబితా రూపొందించడం పై వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. జనవరి1.2024 నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తి అయిన ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ జాబితాలో పేరు నమోదు చర్యలు. తీసుకోవాలని తాసిల్దార్ లను ఆదేశించారు. తమ లాగిన్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలని బిఎల్ఓ స్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి ఆమోదం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి కానందున ఓటర్లు కొన్నిసార్లు పలుదఫాలుగా దరఖాస్తు చేసుకుంటారని అందువల్ల ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సూచించారు.ముఖ్యంగా దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ లు ఏ ఒక్కరు మిగిలి పోకుండా నమోదు చేయించాలని అన్నారు. జాబితాలో ఉన్న పి.డబ్ల్యు.డి. 80 సంవత్సరాలు పైబడిన వారి పేర్లను ముసాయిదా ఓటర్ జాబితాలో మార్కింగ్ చేయించాలని తెలియజేశారు. జనవరి 25 నాడు జాతీయ ఓటర్స్ దినోత్సవం నిర్వహణపై ఇప్పటికే సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి సి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ రాజేష్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం



**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణ రాయిగడ్డ ఒకటవ వార్డులో క్రికెట్ టోర్నమెంట్ కి.శే .పూజారి కృష్ణయ్య,కి.శే. పూజారి రాజు స్మారక క్రికెట్ టోర్నమెంట్ వారి కుటుంబ సభ్యులు పూజారి శివకుమార్, పూజారి నరసింహ, పూజారి చరణ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 18 టీంలు పాల్గొన్నారు. పోటీలు 13 తారీకు నుండి నేడు 16వ తారీకు వరకు నిర్వహించిన టోర్నమెంట్ పోటీలు మంగళవారం వారం నాడు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. టీం కైవసం మొదటి బహుమతి గెలుపొందిన విజేత, శివకృష్ణ వారి టీం సభ్యులు( రెండో బహుమతి రంగం నాని (అభి) వారి సభ్యులు టీం గెలుపొందిన వారికి షీల్డ్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ మాట్లాడుతూ ముందుకొచ్చిన దాతలకు, పూజ శివకుమార్, పూజారి నరసింహ, కౌన్సిలర్ బ్రహ్మాచారి చీర్ల చందర్, పానుగంటి రంజిత్ , మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, బోయ మురళి, మండ్ల దేవన్న నాయుడు, జెటి నరేష్, సహకరించిన వారు, క్రికెట్ టీం లో ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, తెలుపుతూ విజయవంతంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం ఆర్గనైజర్స్ , రాకేష్, ఉంది కోటి మనీ, రంగం నాని, చుక్క విష్ణు, రంగం మణి, తైలం సాయి, రైటర్ రాజేష్. ఈ కార్యక్రమంలో, మండ్ల రఘు రుచి మధు , వంశ మౌని మోహన్, నందిమల్ల విజయ్ ,మండ్ల బాలకృష్ణ, నాగులపల్లి రాము, సంతు రవి, పానుగంటి సుధీర్, మోహన్ రాజ్, సింగనమణి రాజేష్, ఏటీఎం, భాస్కర్, రాయి గడ్డ యూత్ మరియు క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

## - రక్తదానం మహాదానం ఫౌండర్ కాగితాల మధు




**టీ మీడియా, జనవరి 16, వనపర్తి బ్యూరో :** కొత్తకోట మండలం మీరాసిపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య అనారోగ్యంతో పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా అరుదుగా దొరికే ఓ నెగిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధారించడంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకకపోగా యువశక్తి ఫౌండేషన్ ని సంప్రదించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నటువంటి కానిస్టేబుల్ ఆంజనేయులుకి తెలియజేయగా ఒక నిండు ప్రాణం కాపాడటానికి సమాజంలో నేను సైతం అంటూ రక్తదానం చేయడం జరిగింది. ఫౌండర్ కాగితాల మధు మాట్లాడుతూ

ప్రతి ఒక్క యువతి థాంక్స్ వద్దు మీరు కూడా మరో ముగ్గురికి సహాయం చేయాలనారు.యువకులు మీయొక్క బ్లడ్ గ్రూప్ ని తెలుసుకోని ఎవరికైనా అవసరం ఉందంటే బ్లడ్ ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు యువ శక్తి ఫౌండేషన్ వేల మందికి పైగా రక్తదానం చేసిందని తెలియజేశారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే ని సన్మానించిన పిఆర్టియూటిఎస్ సంఘం సభ్యులు



**టీ మీడియా, జనవరి 16, పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దపల్లి శాసనసభ్యులు గా ఎన్నికైన సందర్భంగా చింతకుంట విజయ రమణారావు నీ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిఎఆర్టియూటిఎస్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, ఏ సమస్య వచ్చినా ముందుండి, ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చేస్తాను అనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, టీచర్స్ యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన యువకులు

## - అభినందించిన పెద్దపల్లి రెండవ ఎస్సై



**టీ మీడియా, జనవరి 16, పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ వద్ద తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకున్న మేకల సరిత. దొరికిన హ్యాండ్ బ్యాగ్ ను పోలీస్ స్టేషన్లో అప్పగించి, తమ నిజాయితీని చాటుకున్న తురకల మద్దికుంట యువకులు కలవేణి మహేందర్, ముఖ్యర వేణు. హ్యాండ్ బ్యాగ్ తో పాటు హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న 27 వేల రూపాయల నగదు, రెండు చెక్కులు, 20వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న యువతికి అందజేసిన పోలీసులు. యువకులను పెద్ద పల్లి రెండవ ఎస్సై మల్లేష్ అభినందించారు.